సాక్షి నంద్యాల

శనివారం ‌। 4 । ఫిబ్రవరి । 2023



అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైలంటెంపుల్: భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన వెల్లంపల్లి రామకృష్ణా రెడ్డి రూ.1,01,116 విరాళంగా అందజేశారు.



శ్రీమఠంలో మహారాష్ట్ర భక్తులు

మంత్రాలయం రూరల్: శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు మహారాష్ట్రలోని ఠాణెకు చెందిన దేవేంద్రనాథ్‌సేవా మండలి సభ్యులు 500 మంది మంత్రాలయం వచ్చారు.



టీబీ డ్యాం సమాచారం

పూర్తి మట్టం	:1,633 అడుగులు
ప్రస్తుతం	:1,615.52
టీఎంసీల సామర్థ్యం	:105.788
ప్రస్తుతం	:49.664
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	:000
ఔట్‌ఫ్లో (క్యూసెక్కులు)	:9,546

న్యూస్‌రీల్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

బొమ్మలసత్రం: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. గత నెల జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులపై విధించిన జరిమానాల వివరాలను ఎస్పీ శుక్రవారం ప్రకటనలో వివరించారు. డ్రైవింగ్ లెసెన్స్ లేని 890 మంది, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 1,660 మంది, వన్‌వే, రాంగ్‌రూట్‌లో వెళ్లిన 59 మంది, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసిన 370 మంది, సీటు బెల్టు ధరించని 226 మంది, అతివేగంగా వెళ్లిన 61 మంది, ట్రిబుల్ రైడింగ్ చేసిన 664 మందిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే రాంగ్ పార్కింగ్ చేసిన 1,430 వాహనాలు, సరైన పత్రాలు లేని 829 వాహనాలతో పాటు 439 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులుకు సహకరించాలని కోరారు.

భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ

బొమ్మలసత్రం: శివరాత్రి మహోత్సవాలకు శ్రీశైలం తరలివచ్చే భక్తులకు మెరుగైన వైద్యసేవలందించాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీశైల ఆలయానికి వచ్చే పాదయాత్ర భక్తుల కోసం 14 ప్రాంతాల్లో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయ సమీపంలో 10 ప్రదేశాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఎన్‌ఎంసీ బృందం పరిశీలన

బొమ్మలసత్రం: నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణాన్ని నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ కళాశాల నిర్వహణ కోసం ఎన్‌ఎంసీ సభ్యులు పలు సూచనలు అందించారన్నారు. భవన నిర్మాణం పూర్తి కానున్న నేపథ్యంలో కళాశాలలో ల్యాబ్, టీచింగ్ ఫ్యాకల్టీల నియామకం తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారన్నారు. 2023–24 మెడికల్ సీట్ల భర్తీకి తీసుకోవాల్సిన నియమ నిబంధనలు సూచించారన్నారు.

ప్రతి పనికి తీర్మానం చేయాల్సిందే



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి

జూపాడుబంగ్లా: మండల పరిషత్ గ్రాంటు నుంచి చేపట్టే ప్రతి పనికి తప్పనిసరిగా ఎంపీటీసీ సభ్యుల ఆమోదంతో తీర్మానం చేయాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం వారు జూపాడు బంగ్లా ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీర్మానం చేసిన పనులకు కాకుండా ఇతర పనులకు నిధులు మళ్లించరాదన్నారు. అలా చేయాల్సి వస్తే మొదట చేసిన తీర్మానాన్ని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యుల ఆమోదంతో రద్దు చేసి కొత్త తీర్మానం రూపొందించాలన్నారు. జెడ్పీటీసీలు, గ్రామ పంచాయతీలకు మంజూరైన జనరల్ నిధులు, ప్రత్యేక నిధులతో ఎంపీపీలకు ఎలాంటి సంబంధం ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మంజులవాణి, సూపరింటెండెంట్ జ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, వైఎస్ ఎంపీపీ తోకల కృష్ణారెడ్డి, సర్పంచ్ నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు

కర్నూలు(రాజ్‌విహార్): మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపాలని ప్రజా రవాణ శాఖ(ఆర్టీసీ) కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపినాథ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ జోనల్ ట్రైనింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నడిపే ప్రతి బస్సు నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా శ్రీశైలానికి పంపే ప్రతి బస్సు ఫిట్ ఫర్ షూట్‌గా ధ్రువీకరించిన తరువాతే నడపాలని సూచించారు. శ్రీశైలంతో పాటు మహానంది, బ్రహ్మగుండం, కాల్వబుగ్గ, జగన్నాథగట్టు, గురజాల, యాగంటి, కొలనుభారతి, కొమ్ముచెరువు తదితర క్షేత్రాలకు తగిన సంఖ్యలో బస్సులు తిప్పనున్నట్లు తెలిపారు. సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ప్రజా రవాణ శాఖాధికారులు టి.వెంకటరామం, టి.శ్రీనివాసులు తదిరులు పాల్గొన్నారు.

పుడమి ఒడి.. జలసిరి

పుడమి ఒడిలో జలసిరులు గలగలమంటున్నాయి. పాతాళగంగమ్మ పైపైకి వస్తోంది. ఓ వైపు విస్తారంగా వర్షాలు కురవడం, మరో వైపు రిజర్వాయర్లు జలకళ సంతరించుకోవడంతో నంద్యాల జిల్లాలో భూగర్భ జల మట్టం ఏటా పెరుగుతోంది. గతంలో ఎండిన బోర్లలో సైతం గంగమ్మ ఉబికి వస్తుండటంతో బోరు బావుల కింద వ్యవసాయం సజావుగా సాగుతోంది. సాగునీటి సమస్య లేకుండా పంటలు పండుతుండటంతో రైతులు నిశ్చింతగా ఉన్నారు.



అబ్బులాపురంలో బోరు నుంచి సమృద్ధిగా వస్తున్న నీరు

- పుష్కలంగా భూగర్భ జలాలు
- ఎండిపోయిన బోర్లు సైతం రీచార్జ్
- జిల్లాలో నగటు భూగర్భ నీటి మట్టం 4.77 మీటర్లు
- బండిఆత్మకూరులో 1.02 మీటర్లలోనే అందుబాటులో..



కమ్మవారిపల్లెలో ఎండిపోయిన బోరు మళ్లీ పని చేస్తుండటంతో మిరప సాగు చేసిన దృశ్యం



మదనంతపురంలో బంతి పూల సాగు

కొలిమిగుండ్ల: నంద్యాల జిల్లా భూగర్భం నిండా జలసిరులు ఉన్నాయి. అధికారుల లెక్కల ప్రకారం తాగు, సాగునీటికి ఎలాంటి ఢోకా లేదని తెలుస్తోంది. మూడేళ్లుగా జిల్లాలో భూగర్భ జలాలు పైపైకి వస్తున్నాయి. ఏటా సమృద్ధిగా వర్షాలు కురవడంతో పాటు కృష్ణానది పరవళ్లు తొక్కుతుండటంతో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయి. నది ఆధారంగా జిల్లాలో వెలుగోడు, గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లకు నీరు చేరడం, అలాగే తెలుగు గంగ కాల్వ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూనదిలో నీరు ప్రవహిస్తుండటంతో భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదపడింది. ఆయకట్టుతో పాటు బోరుబావుల కింద వ్యవసాయ పనులు నిత్యం ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు బిజీగా ఉన్నారు. జిల్లాలో 1.32 లక్షల మేర వ్యవసాయ బోర్లు ఉన్నాయి. భూగర్భ జల శాఖాధికారులు ప్రతి నాలుగు నెలలకోసారి భూగర్భ జల నీటి మట్టం లెక్కిస్తారు. జిల్లాలో తాజాగా లెక్కించిన ప్రకారం ప్రస్తుతం సగటు నీటి మట్టం 4.77 మీటర్లుగా నమోదైంది. గత మూడేళ్లలో జిల్లాలో భారీ వర్షాలు కురిసి వాగులు, వంకలు, నదులు ఉప్పొంగి ప్రవహించడంతో భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. దీంతో బోరు బావులలో నీరు సమృద్ధిగా అందుబాటులోకి రావడంతో జిల్లాలో చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. కొన్నేళ్లుగా నీళ్లు లేక ఎండిపోయిన బోర్లలో సైతం పాతాళ గంగమ్మ ఉబికి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సేఫ్ జోన్‌లో జిల్లా..

2014–2019 మధ్య కాలంలో జిల్లాలో తీవ్ర వర్షాభావంతో సాగునీరు లేక రైతులు అవస్థలు పడ్డారు. బోర్లు సైతం ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. రిజర్వాయర్లు, చెరువుల్లో నీరు అడుగంటి భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. వందల అడుగుల లోతు బోర్లు వేసినా నీటి జాడ కనిపించేది కాదు. ప్రస్తుతం 100 అడుగుల్లోపే నీరు పుష్కలంగా లభిస్తోంది. గత మూడేళ్లలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో జిల్లా వ్యాప్తంగా సగటున ప్రస్తుతం 5 మీటర్లలోపే నీరు లభిస్తోంది. గత ఏడాది డిసెంబర్ నెలలో సంబంధిత అధికారులు భూగర్భ జలాలను లెక్కించారు. జిల్లాలో 29 మండలాలు ఉండగా.. బండిఆత్మకూరు, దొర్నిపాడు, శిరివెళ్ల, మహానంది మండలాల్లో 2 మీటర్లలోపు, మరో ఏడు మండలాల్లో 3 మీటర్లలోపు, మరో 9 మండలాల్లో నాలుగైదు మీటర్లలోపే భూ గర్భ జలాలు అందుబాటులో ఉన్నాయి. బేతంచెర్ల మండలంలో సగటున 22.37 మీటర్ల లోతులో నీరు లభిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 5 మీటర్లలోపే భూగర్భ జలాలు ఉండటంతో అన్ని మండలాలు సేఫ్ జోన్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

మండలాల వారీగా తాజా సగటు భూగర్భ నీటి మట్టం

మండలం	నీటి మట్టం (మీటర్లలో)	మండలం	నీటి మట్టం (మీటర్లలో)
బనగానపల్లె	3.47	ప్యాపిలి	9.94
జూపాడుబంగ్లా	3.64	పాణ్యం	4.58
కోవెలకుంట్ల	3.82	ఆళ్లగడ్డ	4.21
కొత్తపల్లె	7.92	ఆత్మకూరు	3.70
కొలిమిగుండ్ల	8.15	చాగలమర్రి	4.47
మిడుతూరు	4.29	బండి ఆత్మకూరు	1.02
అవుకు	2.44	దొర్నిపాడు	1.65
నందికొట్కూరు	11.90	మహానంది	1.95
సంజామల	3.22	శిరివెళ్ల	1.93
పగిడ్యాల	2.97	శ్రీశైలం	11.12
బేతంచెర్ల	22.37	రుద్రవరం	2.41
పాములపాడు	7.32	వెలుగోడు	2.17
డోన్	12.65	ఉయ్యాలవాడ	2.84
గడివేముల	3.39	గోస్పాడు	2.54
		నంద్యాల	2.58

పుష్కలంగా ఉన్నాయి



గతంలో బోరు కింద ఏదైన పంట వేయాలంటే భయమేసేది. పంట వేసిన తర్వాత బోరులో నీరు రాక నష్టపోయేవాళ్లం. మూడేళ్లుగా మా బోరులో ఆ పరిస్థితి లేదు. వర్షాలు బాగా కురవడంతో సాగునీటి సమస్య మళ్లీ రాలేదు. ప్రస్తుతం ఎకరన్నర పొలంలో క్యారెట్ సాగుచేశా. మా బోరులో మళ్లీ నీళ్లు వస్తాయని అసలు ఊహించలేదు.

– శేఖర్, తొర్లమడుగు

ఎండిన బోరులో మళ్లీ నీళ్లు



నాలుగేళ్ల క్రితం బంధువుల నుంచి మూడు ఎకరాల పొలం కొన్నాను. ఆ పొలంలో అప్పటికే ఉన్న బోరు పూర్తిగా ఎండిపోయింది. 2020లో మండలంలో భారీ వర్షాలు కురిశాయి. ఆ సమయంలో బోరులో అమాంతం నీళ్లు పెరిగాయి. ప్రస్తుతం మూడు ఎకరాల్లో సాగు చేసిన మిరప పంటకు పుష్కలంగా నీళ్లు అందుతున్నాయి. మండలంలో గతంలో ఎండిన చాలా బోర్లు మళ్లీ ఉపయోగంలోకి వచ్చాయి.

– చంద్రశేఖర్‌రెడ్డి, కమ్మవారిపల్లె

వేసవిలోనూ ఏ సమస్యా లేదు



ప్రస్తుతం రెండు ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశాను. గతంలో బోరులో నుంచి గ్యాప్ ఇచ్చి నీళ్లు వచ్చేవి. పొలానికి నీళ్లు కట్టేందుకు చాలా సమయం పట్టేది. ఇప్పుడు మూడు ఇంచులు నీళ్లు వస్తున్నాయి. ఎండా కాలంలో కూడా ఎలాంటి సమస్య లేదు.

– శివకేశవరెడ్డి,అబ్బులాపురం

భూగర్భ జలాలు వృథా చేయొద్దు

జిల్లాలో భూగర్భ జలాలు మెండుగా ఉన్నాయి. అన్ని మండలాలు సేఫ్ జోన్‌లో ఉన్నాయి. ఎక్కడా నీటి సమస్య లేదు. నీట మట్టం బాగా పెరిగింది. భూగర్భ జలాలను వృథా చేయకూడదు. ప్రతి ఒక్కరూ భూగర్భ జలాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా ఏర్పాట్లు చేసుకోవాలి.

– రాజశేఖర్, భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్

డోన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

బేతంచెర్ల: డోన్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు–భూరక్ష పథకం కింద మొదటి విడత పైలెట్ ప్రాజెక్టుగా మండలంలోని అంబాపురం గ్రామాన్ని ఎంపిక చేసి రీ సర్వే పూర్తి చేశారు. శుక్రవారం గ్రామంలో 355 మంది రైతులకు 1193.738 ఎకరాలకు సంబంధించి డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మమ్మ చేతుల మీదుగా శాశ్వత భూ హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి రికార్డులను టీడీపీ హయాంలో తప్పుల తడకగా మార్చడంతో అంతటా భూ వివాదాలు పెరిగాయన్నారు. ప్రతి రైతుకు శాశ్వత భూ హక్కు కల్పించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న శాశ్వత భూ హక్కు–భూరక్ష పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గోరుకల్లు రిజర్వాయర్ నుంచి రూ.330 కోట్లతో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. శ్రీమద్దిలేటి నరసింహస్వామి క్షేత్రంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నా టీడీపీ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లీనిక్‌ల ఏర్పాటు సరికొత్త పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగన్న, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరక్టర్ మురళీ కృష్ణ, డీటీ సత్యదీప్, వీఆర్వో హసీనా, సర్వేయర్ అన్నారావు పాల్గొన్నారు.

భూసేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల: జాతీయ రహదారులు, 90 రోజుల ఇళ్ల పట్టాలు, పర్యాటక ప్రదేశాలు, ఇతర ప్రభుత్వ భవన నిర్మాణాలకు అవసరమయ్యే భూసేకరణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ హెచ్చరించారు. సమావేశం నిర్వహించినప్పుడల్లా వచ్చే వారానికి పూర్తి చేస్తామని చెప్పడం తగదన్నారు. జిల్లాలో భూ సేకరణ ప్రక్రియ మందకొడిగా సాగుతోందని, నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసి ప్రగతి తీసుకురాకపోతే చర్యలు తప్పవన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటనరీ హాలులో పలు అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.నిశాంతితో కలిసి తహసీల్దార్లు ఆర్డీఓలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు, రెవెన్యూ రికార్డులో సవరణలు, పట్టాదారు పాసు పుస్తకాలు, మ్యుటేషన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జగనన్న భూ హక్కు – భూ రక్ష పథకం కింద గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యుయేషన్, సమగ్ర రీ సర్వే తదితర అంశాలను పరిశీలించి మ్యూటేషన్ కరెక్షన్స్ దరఖాస్తులకు పరిష్కారం చూపాలన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లు, బ్యాలెట్ బాక్సులు తదితర పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి మాట్లాడుతూ ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించి శ్మశాన వాటికలకు ప్రభుత్వ భూములను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని మండల తహసీల్దార్లకు సూచించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల ఇళ్ల పట్టాల మంజూరుకు ప్రభుత్వ భూములు గుర్తించాలని లేని పక్షంలో భూసేకరణకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే జాతీయ రహదారులు 340సీ, 340బీ, 167లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌ఓ పుల్లయ్య, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, ఎం.దాసు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

5న ఏపీ జేఏసీ అమరావతి 3వ రాష్ట్ర మహాసభలు

కర్నూలు కల్చరల్: ఏపీ జేఏసీ అమరావతి 3వ రాష్ట్ర మహాసభలు ఈనెల 5న కర్నూలులో నిర్వహిస్తున్నట్లు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. శుక్రవారం కర్నూలు కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక.. 5న నగర శివారులోని జీఆర్‌సీ కన్వెన్షన్‌లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. కార్యవర్గ సమావేశంలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలపై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.

ఉన్నత చదువులకు ప్రభుత్వ భరోసా

- జగనన్న విదేశీ విద్యా దీవెనకు ముగ్గురు ఎంపిక
- రూ. 12,25,400 లబ్ధి
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్



చెక్కును అందజేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నంద్యాల: పేద విద్యార్థులు విదేశాల్లోని యూనివర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఈ ఏడాది టాప్ 200 విదేశీ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందిన 213 మంది విద్యార్థులకు మొదటి విడత సాయంగా రూ.19.95 కోట్లు ఆర్థిక సహాయన్ని బటన్ నొక్కి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్‌తో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, అధికారులు కలెక్టరేట్ నుంచి లైవ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద జిల్లాలో అర్హులైన ముగ్గురు విద్యార్థులకు రూ.12,25,400 విద్యార్థుల తల్లుల ఖాతాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యనభ్యసించేలా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా కజకిస్తాన్ అల్ ఫరాబి నేషనల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ జనరల్ మెడిసిన్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులైన ఎస్‌ఏ రహమాన్‌కు మొదటి విడత కింద రూ.3,00,200, షేక్ అంజుం జునైరా విద్యార్థికి రూ.3,00,200, యునైటెడ్ స్టేట్స్‌లో కెమికల్ ఇంజినీర్ విద్యనభ్యసిస్తున్న పోచా చైతన్య కుమార్ రెడ్డికి రూ.6,25,000 వారికి జమ చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేశారన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ప్రధాన ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ తదితర అధికారులు చెక్కును అందచేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చింతామణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉసేనయ్య, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహబూబ్ బాషా, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రీమార్ట్‌తో శుభ్రమైన మాంసం



మాట్లాడుతున్న రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీరాములు

నంద్యాల(అర్బన్): ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రీమార్టుతో పరిశుభ్రమైన మాంసాన్ని అందుబాటులోకి తెస్తుందని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీరాములు తెలిపారు. స్థానిక పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో మాంసం వినియోగదారులు, విక్రయదారులకు నాణ్యమైన మాంసం వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టులుగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మొదట ప్రీమార్ట్‌లను ప్రారంభించనున్నామన్నారు. వీటి ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు వస్తే యూనిట్ కాస్ట్ రూ.15.34 లక్షలు కాగా అందులో 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ఆధునిక జంతు వధ శాలలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మీట్ కార్పొరేట్ ఎండీ డాక్టర్ విజయుడు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రీమార్ట్‌ల ఏర్పాటు తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో విస్తరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ప్యాపిలి గొర్రెల పెంపకం దారుల శిక్షణా కేంద్రం ఉప సంచాలకులు శాంతయ్య, నంద్యాల జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రం అధికారి రవిబాబు, శ్రీనివాసరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళపై కాలుదువ్వి స్థాయి దిగజార్చుకోను

- ఎవరో బురద జల్లితే సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- నంద్యాల అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు
- మొదట అప్పులోళ్లకు సమధానం చెప్పాలని భూమా అఖిలకు హితవు
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల: ‘శిల్పా, భూమా కుటుంబాల సత్తాపై మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చర్చకు రమ్మంటోంది. ప్రజా క్షేత్రంలో ఎవరి సత్తా ఏంటో ప్రజలే నిరూపించారు. రాయలసీమలో ఆడోళ్ల జోలికి వెళ్లరు.. మహిళపై కాలు దువ్వి నేను నా స్థాయి దిగజార్చుకోను. చంద్రబాబునాయుడులా నీతిమాలిన రాజకీయాలు చేయను’ అని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం శిల్పా స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శిల్పా రవి మాట్లాడుతూ తన రాజకీయ హీరో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని, జీవితాంతం ఆయన వెంటే ఉంటానన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పక్షం నుంచి తాము ప్రతిపక్షంలోకి వచ్చామని, వారి మాదిరి ప్రతిపక్షం నుంచి అధికార పక్ష పార్టీలోకి చేరి మంత్రి పదవి అనుభవించలేదన్నారు. గత ఎన్నికల్లో 35 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందానని, అఖిలప్రియ ఎన్ని ఓట్లతో ఓడిపోయారో అందరికీ తెలుసునన్నారు. అప్పుల కోసం ఆమె ఇంటి ముందే బ్యాంకు అధికారులు, బంధువులు ధర్నాలు చేస్తున్నారని, ముందు ఆ పరిస్థితిని సరిదిద్దుకోవాలని హితవు పలికారు. నంద్యాల మెడికల్ కాలేజీని రూ.475 కోట్లతో నిర్మిస్తుంటే టీడీపీ నాయకులు వారి అనుచరుల ద్వారా కోర్టులో కేసులు వేయించి అడ్డుకున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని, మే నాటికి కళాశాల పనులు పూర్తవుతాయన్నారు. పట్టణంలో 3 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధమవుతున్న సమయంలో టీడీపీ నాయకులు కోర్టులో కేసులు వేశారని, ఆ కేసు కూడా త్వరలో కొట్టి వేస్తే పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. చివరకు కలెక్టర్ కార్యాలయం కూడా ఆర్‌ఏఆర్‌ఎస్ భూముల్లో వద్దని కోర్టులో వేశారని, కాని ఆ కేసు కూడా హైకోర్టు కొట్టేసిందన్నారు. నంద్యాల అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరన్నారు. పట్టణంలో ఆర్డీటీ సంస్థ రూ.2.50 కోట్ల వ్యయంతో చేపట్టిన బాలికల జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తి చేశారని, ఈ నెల 8న ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, నంద్యాల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు

జూపాడుబంగ్లా: ఉపాధిహామీ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని పీడీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం జూపాడుబంగ్లా ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం వద్ద సోషల్ ఆడిట్ బహిరంగ సభ నిర్వహించారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన రూ.7,66,08,315 విలువైన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి కేవలం రూ.90,213 మేర అక్రమాలు జరిగినట్లు తేల్చారు. జిల్లా అధికారులు రికవరీకి ఆదేశించారు. సోషల్ ఆడిట్ అనంతరం పీడీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధికూలీల సంఖ్యను మరింతగా పెంచాలని సిబ్బందికి సూచించారు. సామాజిక తనిఖీ తూతూమంత్రంగా జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కార్యక్రమంలో మానిటరింగ్ మేనేజ్‌మెంటు మరియు డెవలప్‌మెంటు ఎవల్యూషన్ అధికారి భాస్కర్‌నాయుడు, అసిస్టెంటు డ్వామా విజిలెన్స్ జిల్లా అధికారి పక్కీరప్ప, ఏపీడీ అన్వరాబేగం, ఎంపీడీఓ మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.


సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్న పీడీ రామచంద్రారెడ్డి, అధికారులు

Canara Bank
ARM బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్ సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026 ఫోన్ నం.: 040- 27725259, 27725260/83/85, ఇమెయిల్: cb2752@canarabanak.com

అనుబంధం -3A డిమాండ్ నోటీస్ (సెక్షన్ 13 (2))
మరణించిన ఋణ గ్రహీతకు చెందిన న్యాయ వారసులకు నోటీస్

Ref : 7700- BR/2752/CHALLA/DN/LH/2022-23/MS తేది : 11.01.2023

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీస్. దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించిన ఆస్తుల తనఖా ద్వారా, మా పేరున మీరు అమలు చేసిన సంబంధిత డాక్యుమెంట్ల మేరకు దిగువ తెలిపిన సదరు రుణం/రుణ సదుపాయాలు తగు విధంగా హామీ కల్పించబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ రుణ బాధ్యతలను తీర్చడంలో మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు రుణాన్ని నిరర్థక ఆస్తిగా వర్గీకరించింది. అందువలన పూర్తి రుణ మొత్తాన్ని తీర్చవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మేము మీకు ఈ నోటీస్ జారీచేస్తున్నాము

రుణ గ్రహీత/గ్యారంటార్/తనఖా పెట్టిన వ్యక్తి: 1. శ్రీమతి చల్లా శ్రీదేవి రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి భార్య, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 2. శ్రీమతి చల్లా బృందా రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమార్తె, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 3. శ్రీ చల్లా పృథ్వీరెడ్డి న్యాయవారసుడు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమారుడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 4. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథ రెడ్డి భార్య, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 5. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి (సహజ సంరక్షకురాలు రాజ్యాభిషేక్ రెడ్డి తల్లి) న్యాయవారసుడు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథరెడ్డి కుమారుడు మరియు స్వర్గీయ శ్రీ రామకృష్ణారెడ్డి మనుమడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 6. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి (సహజ సంరక్షకురాలు, రామకృష్ణారెడ్డి తల్లి), న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథరెడ్డి కుమారుడు మరియు స్వర్గీయ శ్రీ రామకృష్ణారెడ్డి మనుమడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122.

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002, ఇందులో ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును. క్రింద నియమించబడిన కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు దిగువ తెలిపిన విధంగా ఇందుమూలంగా మీకు ఈ నోటీస్ జారీ చేస్తున్నారు.

మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇందులో ఇక మీదట రుణ గ్రహీతగా పిలువబడతారు) (దిగువ తెలిపిన షెడ్యూల్ Aలో మరింత పూర్తిగా వివరించబడిన) అయిన మీరు దిగువ తెలిపిన షెడ్యూల్B లో తెలిపిన రుణ సదుపాయం/సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు కెనరా బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్ పేరున) సెక్యూరిటీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. అందుకుగాను షెడ్యూల్ Cలో పేర్కొన్న ఆస్తులను హామీ కల్పించారు. పైన తెలిపిన సదరు ఒప్పందంలలోని నియమ నిబంధనలకు అనుగుణంగా సదరు మొత్తాలను వారు తిరిగి చెల్లిస్తారని అండర్‌టేకింగ్‌తో రుణ సదుపాయాన్ని అతను/ఆమె/వారు సదరు ఒప్పందం మేరకు వినియోగించుకున్నారు. శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి మరణించారని మాకు తెలియవచ్చినది.

రుణగ్రహీత మరణించిన తర్వాత, అతని/ఆమె న్యాయవారసులు అయిన మీరు దానిపై వడ్డీతోపాటు రూ. 4,95,00,000/- (నాలుగు కోట్ల తొంభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) పరిమితి వరకు రుణ సదుపాయాల కొరకు రుణగ్రహీతచే బ్యాంక్‌కు బాకీ పడిన లేదా అయిన అన్ని బాధ్యతలు మరియు రుణ బకాయిలను చెల్లింపుకు మరియు అన్ని మనీల డిమాండ్‌పై చెల్లింపు కొరకు బాధ్యులై ఉన్నారు.

రుణగ్రహీత 28.11.2016, 15.05.2017 తేదీ గల రుణ ఒప్పందాన్ని పాటించుటలో విఫలమైనారని మరియు సదరు రుణ సహాయం/రుణ సదుపాయం/సదుపాయాల నిర్వహణ మరియు కార్యకలాపాలు క్రమరాహిత్యంగా ఉన్నాయి మరియు పలుమార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ రుణగ్రహీత/న్యాయవారసులు బకాయిలు తీర్చుటలో విఫలమైనారని, దీని కారణంగా నిరర్థక ఆస్తి (NPA)గా రుణాన్ని వర్గీకరించుట బ్యాంక్‌కు తప్పనిసరి అవుతుందని ఈ నోటీస్ ద్వారా మీకు తెలియజేయడమైనది.

ఈ ప్రకటన అందిన తేది నుండి 60 రోజులలోగా బ్యాంకుకు షెడ్యూల్ D లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత యొక్క పూర్తి బకాయిలను చెల్లించేందుకు ఈ నోటీస్ జారీ చేయడం ద్వారా చట్టంలోని సెక్షన్ 13 (11)తో చదువబడే సెక్షన్ 13 (2) క్రింద హక్కును వినియోగించుకొంటూ న్యాయవారసులయిన మిమ్మల్ని బ్యాంక్ ఇందుమూలంగా కోరుతుంది. తదుపరి, సదరు రుణగ్రహీత నుండి తన బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంక్‌చే తీసుకోబడిన ప్రొసీడింగ్స్‌కు సంబంధించి అన్ని అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొ॥ వాటితోపాటు షెడ్యూల్ Dలో తెలిపిన రేటు వంతున భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించుటకు మీరు బాధ్యులై ఉన్నారని మీకు తెలియజేయడమైనది.

చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ననుసరించి పైన పేర్కొన్న విధంగా తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో పాటు పైన తెలిపిన మొత్తం రూ. 6,44,95,113/- (ఆరు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) లను బ్యాంక్‌కు తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైతే, సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) (a) మరియు (4)(b) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుందనే వాస్తవాన్ని మీరు గ్రహించవలెను, దాని సారాంశం, ఈ సమస్య తీవ్రతను తెలియజేసేందుకు దిగువ ఇవ్వబడింది :

సెక్షన్ 13(4) - సబ్ -సెక్షన్ (2)లో నిర్దిష్టపరిచిన కాల వ్యవధిలోగా పూర్తిగా బకాయిని చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ తన సెక్యూర్డ్ రుణాన్ని రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన చర్యలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటి సహాయాన్ని తీసుకోవచ్చు, అవి;

(a) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకొనుటకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కుతో సహా రుణగ్రహీత యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుట;

b) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకొనుటకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కుతో సహా రుణగ్రహీత వ్యాపార నిర్వహణను చేపట్టుట: అయితే లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కు రుణం కోసం సెక్యూరిటీగా ఉంచిన రుణ గ్రహీత వ్యాపారం యొక్క తగిన భాగంలో మాత్రమే వినియోగించుకోబడుతుంది;

అయితే పూర్తి వ్యాపారం లేదా వ్యాపారంలోని భాగం నిర్వహణ విడదీయదగినది అయితే, సెక్యూర్డ్ క్రెడిటార్ రుణం కోసం సెక్యూరిటీకి సంబంధించి రుణగ్రహీత యొక్క అట్టి వ్యాపార నిర్వహణను చేపడతారు; మరియు సదరు చట్టంలోని వర్తించు ఇతర నిబంధనలు క్రింద

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

సెక్షన్ 13(13)ని అనుసరించి, మీరు బ్యాంక్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా దిగువ షెడ్యూల్ Cలో వివరించిన సదరు సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని మీరు గమనించవలెను. సదరు చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా చట్టబద్ధ నిషేధాజ్ఞ/ నిర్బంధాన్ని ఉల్లంఘిస్తే నేరం అవుతుందని కూడా తదుపరి మీరు గమనించవలెను మరియు ఏ కారణం వలన అయినా సెక్యూర్డ్ ఆస్తులు వ్యాపార సాధారణ క్రమంలో విక్రయిస్తే లేదా లీజుకు ఇవ్వబడితే, రాబట్టుకున్న అమ్మకం రాబడులు లేదా ఆదాయం బ్యాంక్ వద్ద డిపాజిట్ చేయబడుతుంది. దీనికి సంబంధించి మీరు అట్టి రాబట్టుకున్న దానికి/ ఆదాయానికి తగిన లెక్కలు చెప్పవలెను.

మాకు రుణగ్రహీత నుండి బకాయిపడిన మరియు చెల్లించవలసిన మొత్తాల కోసం బ్యాంక్ తదుపరి చేసే డిమాండ్స్‌తో పాటు ఏవేని ఇతర హక్కులు లేదా పరిష్కారాలకు ప్రతికూలాభిప్రాయం లేకుండా మరియు రద్దు అయినట్లుగా భావించకుండా ఉండేందుకు కూడా ఈ డిమాండ్ నోటీసు ఉంటుంది.

అమలులో ఉన్న చట్టం మరియు/లేదా ఏవేని ఇతర చట్టం క్రింద మాకు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా ఇది ఉంటుంది.

ఈ నోటీస్ క్రింద డిమాండ్‌ను పాటించి, అన్ని సమస్యలను నివారించవలెను. ఒకవేళ పాటించనట్లయితే, అన్ని వ్యయాలు మరియు పరిణామాలకు మిమ్మల్ని బాధ్యుల్ని చేస్తూ తదుపరి అవసరమైన చర్య తీసుకోబడును.

చెల్లించవలసిన మిగులు రుణ బకాయి మొత్తం: రూ.6,44,95,113/- (ఆరు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల ఒక వంద పదమూడు రూపాయలు మాత్రమే) ఈ తేదీ వరకు కలుపబడిన వడ్డీ మరియు ఇతర వ్యయాలతో. NPA తేది: 01-12-2020, డిమాండ్ నోటీసు తేది: 11-01-2023. Loan A/c. No.: 30341250000397 (Overdraft), Loan A/c. No.:30349910000202 (Synd MSME)

సెక్యూరిటీ ఆస్తుల వివరాలు: చరా ఆస్తులు: ప్లాంట్ అండ్ మెషినరీ, స్టాక్స్ మరియు బుక్‌డెట్స్ (టైటిల్ హోల్డర్ పేరు: మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్). స్థిర ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, బహదూర్‌పల్లి గ్రామం వద్ద గల సర్వే నం.69/భాగం మరియు 71/భాగం లోని ప్రమిసెస్ నం.4-47/1 కలిగిన ఎ.0-11.28 గుంటల విస్తీర్ణంలోని భూమి మరియు భవనం యావత్తు. SRO మేడ్చల్‌లోని డాక్యుమెంట్ నం. 1314/2011. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల రోడ్డు, దక్షిణం: M వెంకటేష్‌కు చెందిన సర్వే నం.71లోని వ్యవసాయ భూమి, తూర్పు: సర్వే నం.69 మరియు 71లోని వ్యవసాయ భూమి, పశ్చిమం: సర్వే నం.69 మరియు 71 లోని వ్యవసాయ భూమి.

తేది: 11-01-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బ్యాట్ ఝుళిపిస్తూ.. బౌండరీలు దాటిస్తూ!

● రెండో రోజు రసవత్తరంగా సాగిన సాక్షి ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

SAKSHI PREMIER LEAGUE

కర్నూలు (టౌన్): నగరంలోని వైద్య కళాశాల క్రీడా మైదానంలో సాక్షి ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు రెండోరోజు శుక్రవారం రసవత్తరంగా సాగాయి. నిర్ణీత 10 ఓవర్లలో వివిధ జట్లకు చెందిన క్రికెటర్లు బ్యాట్‌ను ఝుళిపించారు. బంతిని బౌండరీలు దాటించారు. ఫోర్లు, సిక్సర్లతో అలరించారు. రెండోరోజు మొదటి మ్యాచ్ శంకరాస్ డిగ్రీ కళాశాల, రాయలసీమ యూనివర్సిటీ జట్ల మధ్య జరిగింది. టాస్ నెగ్గి శంకరాస్ డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 50 పరుగులు చేసింది. స్కోర్ తక్కువగా ఉన్నా విజయం కోసం రాయలసీమ యూనివర్సిటీ జట్టు శ్రమించాల్సి వచ్చింది. మొత్తం 8.3 ఓవర్లు ఆడి 7 వికెట్లు నష్టానికి 51 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో మ్యాచ్ జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ ఎంచుకుని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేసింది. జట్టులో యోగిబాబు అత్యధికంగా 26 పరుగులు చేశారు. ఆ తరువాత ప్రత్యర్థి జట్టు 10 ఓవర్లు ఆడి 4 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసి చేతులెత్తేసింది. దీంతో జి. పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు విజయం సాధించింది. మూడో మ్యాచ్ సెయింట్ జాన్స్ డిగ్రీ కళాశాల, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గి సెయింట్ జాన్స్ డిగ్రీ కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. 71 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఆళ్లగడ్డ కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల జట్టు కేవలం 5.4 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. జట్టులో తేజ 7 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 39 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రవిశేఖర్ 4 ఫోర్లు కొట్టి 23 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించాడు.


సాక్షి ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీల్లో రెండో రోజు తలపడుతున్న క్రీడాకారులు

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

డిస్ట్రిక్ట్ స్పాన్సర్
GPCET
Pioneering Innovative Education


రెండో రోజు పోటీల్లో గెలుపొందిన రాయలసీమ యూనివర్సిటీ జట్టు,


పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ జట్టు


కేవీ సుబ్బారెడ్డి కళాశాల జట్టు


ఈల వేస్తూ ఉత్సాహపరుస్తూ..


వికెట్ తీసేలా బౌలింగ్ చేస్తూ..


ఔట్‌కు అప్పీల్ చేస్తూ..


వికెట్ పడిన ఆనందంలో..

'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానం చేయండి

● కేంద్ర బృందం సభ్యులకు అల్లూరు రైతుల విజ్ఞప్తి

ఉయ్యాలవాడ: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర బృందం సభ్యులను అల్లూరు గ్రామస్తులు, రైతులు అభ్యర్థించారు. శుక్రవారం అల్లూరు గ్రామాన్ని కేంద్ర బృందం పరిశీలకులు పరిశీలకులు ప్రదీప్‌కుమార్ పైక్రే, సంతోష్ కుమార్ ప్రధాన్ సందర్శించారు. గ్రామంలో మూడేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం సంక్షేమ పథకాలు అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు తమ గృహాల వద్దకే చేరుతున్నాయని చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై వారు అభినందించారు. అనంతరం గ్రామ సచివాలయంలో సర్పంచ్ మాదర కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులపై చర్చ ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఓబుళరెడ్డి, స్వప్న, ఉప సర్పంచ్ బోరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి వ్యవసాయ రంగంలో పెట్టుబడులు అధికంగా వెచ్చించాల్సి వస్తోందని, ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుబంధంగా చేస్తే కూలీల ఖర్చు ఆదా అవుతుందని సూచించారు. గ్రామంలో పారిశుద్య పనులు చేస్తున్న హరిత రాయబారులకు వేతనాలు అందడం లేదని వారి దృష్టికి తెచ్చారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు కూడా 14, 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు మంజూరు కాలేదన్నారు. ఉయ్యాలవాడ మండలంలో రైతులు అత్యధికంగా శనగ పంట సాగు చేస్తారని, మద్దతు ధర కనీసం రూ. 7 వేలకు పెంచాలని కోరారు. ప లు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర బృందం పేర్కొ ంది. కార్యక్రమంలో జిల్లా కోర్స్ రీసోర్స్ పర్సన్ దాసు, ఏపీడీ సాంబశివరావు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ డీఈలు రమేష్, నరసింహుడు, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఏపీఎం శేఖర్, ఏపీఓ రవిప్రకాష్, పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్‌క్రిష్ణ, డిప్యూటీ తహసీల్దార్లు వెంకటస్వామి, తులసీకృష్ణ పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

మట్కా డాన్ అసదుల్లా అరెస్ట్

కర్నూలు: మట్కా డాన్ అసదుల్లాను మరోసారి పోలీసులు అరెస్టు చేశారు. ఈయన కొన్నేళ్లుగా జిల్లాలో మట్కా నిర్వహిస్తూ రెండుసార్లు జిల్లా బహిష్కరణకు, రెండుసార్లు పీడీ కేసులో కడప సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించాడు. దాదాపు 50కి పైగా జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయి. అయినప్పటికీ మట్కా నిర్వహణ కొనసాగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో శుక్రవారం మధ్యాహ్నం ఇంటిపై నిఘా వేసి అసదుల్లాతో పాటు మట్కా బీటర్ దస్తగిరమ్మను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి అరకిలో ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ తబ్రేజ్ తెలిపారు.

Canara Bank
ARM బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్ సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026. ఫోన్ నం.: 040-27725259, 27725260/83/85. ఇమెయిల్: cb2752@canarabanak.com

అనుబంధం-2 డిమాండ్ నోటీస్ [సెక్షన్ 13 (2)]
ఇంతకుముందరి డిమాండ్ నోటీసులు ఏవేని ఉంటే వాటి అన్నింటిని రద్దు చేస్తూ ఈ డిమాండ్ నోటీసు జారీ చేయబడినది

Ref: 7700-BR/2752/CHALLA/DN/2022/MS తేది : 11.01.2023

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీస్. దిగువ షెడ్యూల్‌లో మరింత నిర్దిష్టంగా వివరించిన ఆస్తుల తనఖా ద్వారా, మా పేరున మీరు అమలు చేసిన సంబంధిత డాక్యుమెంట్ల మేరకు దిగువ తెలిపిన సదరు రుణం/రుణ సదుపాయాలు తగు విధంగా హామీ కల్పించబడినవి. నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం మీ రుణ బాధ్యతలను తీర్చడంలో మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు రుణాన్ని నిరర్థక ఆస్తిగా వర్గీకరించింది. అందువలన పూర్తి రుణ మొత్తాన్ని తీర్చవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మేము మీకు ఈ నోటీస్ జారీచేస్తున్నాము

రుణగ్రహీత/గ్యారంటార్/తనఖా పెట్టిన వ్యక్తి: 1. మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు దాని MD శ్రీ చల్లా విఘ్నేశ్వర రెడ్డి తండ్రి స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి, రిజిస్టర్డ్ ఆఫీస్: అక్షర ఇంజినీర్స్ ఎదురుగా, మహీంద్ర సత్యం లేన్, సర్వే నం.69 మరియు 71, బహదూర్‌పల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500043. 2. మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించువారు దాని MD శ్రీ చల్లా విఘ్నేశ్వర రెడ్డి తండ్రి స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి, అడ్మిన్ ఆఫీస్: ఫ్లాట్ నం.102, మెట్రో రెసిడెన్సీ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500082. 3. శ్రీ చల్లా విఘ్నేశ్వర రెడ్డి తండ్రి స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి, మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, MD, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 4. శ్రీమతి చల్లా రాధిక రెడ్డి భర్త శ్రీ చల్లా విఘ్నేశ్వరరెడ్డి, గ్యారంటార్ మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122

దిగువ తెలిపినవారు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి న్యాయవారసులు:

6. శ్రీమతి చల్లా శ్రీదేవి రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి భార్య, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 7. శ్రీమతి చల్లా బృందా రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమార్తె, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 8. శ్రీ చల్లా పృథ్వీరెడ్డి న్యాయవారసుడు మరియు స్వర్గీయ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి కుమారుడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 9. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథ రెడ్డి భార్య, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 10. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి (రాజ్యాభిషేక్ రెడ్డి సహజ సంరక్షకురాలు తల్లి) న్యాయవారసుడు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథరెడ్డి కుమారుడు మరియు స్వర్గీయ శ్రీ రామకృష్ణారెడ్డి మనుమడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122. 11. శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి రెడ్డి (సహజ సంరక్షకురాలు, రామకృష్ణారెడ్డి తల్లి, న్యాయవారసురాలు మరియు స్వర్గీయ శ్రీ చల్లా భగీరథరెడ్డి కుమారుడు మరియు స్వర్గీయ శ్రీ రామకృష్ణారెడ్డి మనుమడు, ఇంటి నెం.2-45, చల్లా భవన్, రాజా స్ట్రీట్, బికు గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518 122

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002, ఇందులో ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును. క్రింద నియమించబడిన కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు (ఇందులో ఒకమీదట "సెక్యూర్డ్ క్రెడిటార్" రిఫర్ చేయబడును) దిగువ తెలిపిన విధంగా ఇందుమూలంగా మీకు ఈ నోటీస్ జారీ చేస్తున్నారు.

మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహించువారు దాని MD శ్రీ చల్లా విఘ్నేశ్వర రెడ్డి (ఇందులో ఇక మీదట రుణగ్రహీత 1గా పిలువబడతారు) అయిన మీరు దిగువ తెలిపిన షెడ్యూల్ Aలో తెలిపిన రుణ సదుపాయం/సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ పేరున సెక్యూరిటీ ఒప్పందం/లు కుదుర్చుకున్నారు. సదరు రుణ సదుపాయాన్ని వినియోగించుకునేటప్పుడు పైన తెలిపిన ఒప్పందాలలోని నియమ నిబంధనలకు అనుగుణంగా రుణ మొత్తాలు తిరిగి చెల్లించేందుకు అండర్‌టేకింగ్ కుదుర్చుకున్నారు.

2. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, శ్రీమతి చల్లా రాధికారెడ్డి మరియు లేట్ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (ఇందులో ఇకమీదట "గ్యారంటార్" గా రిఫర్ చేయబడును) దానిపై వడ్డీతోపాటు రూ. 4,95,00,000/- (నాలుగు కోట్ల తొంభై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) పరిమితి వరకు రుణ సదుపాయాల కొరకు రుణగ్రహీతచే సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బాకీ పడిన లేదా అయిన అన్ని బాధ్యతలు మరియు రుణ బకాయిలను చెల్లింపుకు మరియు అన్ని మనీల డిమాండ్‌పై చెల్లింపు కొరకు హామీ ఇచ్చారు.

M/s. చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (షెడ్యూల్ Bలో తెలిపిన వ్యక్తి) అయిన మీరు సెక్యూర్డ్ ఆస్తుల నిమిత్తం అగ్రిమెంట్లు కూడా కుదుర్చుకున్నారు, అవి దిగువ షెడ్యూల్ B3లో వివరించబడినవి.

అయితే, ఆగస్ట్ 2020 (నెల/సంవత్సరం) నుండి, సదరు రుణ సహాయం/రుణ సదుపాయాల నిర్వహణ మరియు కార్యకలాపాలు క్రమ రాహిత్యంగా ఉన్నాయి. సెక్యూర్డ్ అసెట్స్‌పై నిర్వహించబడే అకౌంట్ బుక్స్ సెక్యూర్డ్ క్రెడిటార్ నిమిత్తం రుణగ్రహీత బకాయి 31.12.2022 నాటికి రూ. 6,44,95,113/- (ఆరు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) గా ఉంది, భవిష్యత్ వడ్డీ రేటుతోపాటు దాని వివరాలు దిగువ షెడ్యూల్ Cలో పేర్కొనబడినవి. రుణగ్రహీత/గ్యారంటార్ ఇచ్చిన సమయంలోగా సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలను తీర్చుటలో పైన తెలిపిన సదరు అగ్రిమెంట్ నియమాలను పాటించుటలో విఫలమైనారని మరియు బకాయిలు చెల్లించకుండా తప్పించుకుంటున్నారని కూడా తదుపరి తెలియజేయడమైనది. పైన తెలిపిన సదరు రుణ సహాయం/రుణ సదుపాయం/సదుపాయాల నిర్వహణ మరియు కార్యకలాపాలు నిలిచిపోయాయి మరియు అసలు రుణం/వాయిదా మరియు దానిపై వడ్డీ తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్‌కు పాల్పడిన కారణంగా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన ఆస్తి వర్గీకరణకు సంబంధించిన ఆదేశాలు/ మార్గదర్శకాలకు అనుగుణంగా 01.12.2020 నాటికి నిరర్థక ఆస్తి (NPA)గా రుణాన్ని వర్గీకరించుట సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తప్పనిసరి అవుతుంది.

రుణగ్రహీత సదరు బకాయిలు/మిగులు బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు నిర్లక్ష్యం చేసారని మరియు ఈ ప్రకటన అందిన తేది నుండి 60 రోజులలోగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు షెడ్యూల్ C లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత యొక్క పూర్తి బకాయిలను చెల్లించేందుకు ఈ నోటీస్ జారీ చేయడం ద్వారా చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనదని ఈ నోటీస్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ మిమ్మల్ని కోరుతున్నారు. తదుపరి, తన బకాయిలు రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే తీసుకోబడిన ప్రొసీడింగ్స్‌కు సంబంధించి అన్ని వ్యయాలు, ఛార్జీలు, ఖర్చులు మరియు అనుషంగిక ఖర్చులతోపాటు సంవత్సరానికి 13.30%, 13.55% రేటు వంతున భవిష్యత్ వడ్డీని కూడా చెల్లించుటకు మీరు బాధ్యులై ఉన్నారని మీకు తెలియజేయడమైనది.

చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ననుసరించి పైన పేర్కొన్న విధంగా తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో పాటు పైన తెలిపిన మొత్తం రూ. 6,44,95,113/- (ఆరు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) లను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) (a) మరియు (b) క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకుంటారనే వాస్తవాన్ని మీరు గ్రహించవలెను, దాని సారాంశం, ఈ సమస్య తీవ్రతను తెలియజేసేందుకు దిగువ ఇవ్వబడింది :

13(4) - సబ్ -సెక్షన్ (2)లో నిర్దిష్టపరిచిన కాల వ్యవధిలోగా పూర్తిగా బకాయిని చెల్లించుటలో రుణగ్రహీత/గ్యారంటార్ విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ తన సెక్యూర్డ్ రుణాన్ని రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన చర్యలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటి సహాయాన్ని తీసుకోవచ్చు, అవి;

(a) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకొనుటకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కుతో సహా రుణగ్రహీత/గ్యారంటార్ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుట; b) సెక్యూర్డ్ ఆస్తి రాబట్టుకొనుటకు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కుతో సహా రుణగ్రహీత వ్యాపార నిర్వహణను చేపట్టుట: అయితే లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీకి హక్కు రుణగ్రహీత రుణం కోసం సెక్యూరిటీగా ఉంచిన వ్యాపారం యొక్క తగిన భాగంలో మాత్రమే వినియోగించుకోబడుతుంది; అయితే పూర్తి వ్యాపారం లేదా వ్యాపారంలోని భాగం నిర్వహణ విడదీయదగినది అయితే, సెక్యూర్డ్ క్రెడిటార్ రుణం కోసం సెక్యూరిటీకి సంబంధించి రుణగ్రహీత యొక్క అట్టి వ్యాపార నిర్వహణను చేపడతారు; మరియు సదరు చట్టంలోని వర్తించు ఇతర నిబంధనలు క్రింద

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

సెక్షన్ 13(13)ని అనుసరించి, రుణగ్రహీత/గ్యారంటార్ సెక్యూర్డ్ క్రెడిటార్ వ్రాతపూర్వక అనుమతి లేకుండా దిగువ షెడ్యూల్ Bలో వివరించిన సదరు సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని మీరు గమనించవలెను. సదరు చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా చట్టబద్ధ నిషేధాజ్ఞ/ నిర్బంధాన్ని ఉల్లంఘిస్తే నేరం అవుతుందని కూడా తదుపరి మీరు గమనించవలెను మరియు ఏ కారణం వలన అయినా సెక్యూర్డ్ ఆస్తులు వ్యాపార సాధారణ క్రమంలో విక్రయిస్తే లేదా లీజుకు ఇవ్వబడితే, రాబట్టుకున్న అమ్మకం రాబడులు లేదా ఆదాయం సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద డిపాజిట్ చేయబడుతుంది. దీనికి సంబంధించి మీరు అట్టి రాబట్టుకున్న దానికి/ ఆదాయానికి తగిన లెక్కలు చెప్పవలెను.

మీచే బకాయిపడిన మరియు చెల్లించవలసిన మొత్తాల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ తదుపరి చేసే డిమాండ్స్‌తో పాటు ఏవేని ఇతర హక్కులు లేదా పరిష్కారాలకు ప్రతికూలాభిప్రాయం లేకుండా మరియు రద్దు అయినట్లుగా భావించకుండా ఉండేందుకు కూడా ఈ డిమాండ్ నోటీసు ఉంటుంది.

అమలులో ఉన్న చట్టం మరియు/లేదా ఏవేని ఇతర చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే ఏవేని ఇతర హక్కులకు ప్రతికూలాభిప్రాయం లేకుండా అది ఉంటుంది.

ఈ నోటీస్ క్రింద డిమాండ్‌ను పాటించి, అన్ని సమస్యలను నివారించవలెను. ఒకవేళ పాటించనట్లయితే, అన్ని వ్యయాలు మరియు పరిణామాలకు మిమ్మల్ని బాధ్యుల్ని చేస్తూ తదుపరి అవసరమైన చర్య తీసుకోబడును.

చెల్లించవలసిన మిగులు రుణ బకాయి మొత్తం: రూ.6,44,95,113/- (ఆరు కోట్ల నలభై నాలుగు లక్షల తొంభై ఐదు వేల ఒక వంద పదమూడు రూపాయలు మాత్రమే) ఈ తేదీ వరకు కలుపబడిన వడ్డీ మరియు ఇతర వ్యయాలతో. NPA తేది: 01-12-2020, డిమాండ్ నోటీసు తేది: 11-01-2023. Loan A/c. No.: 30341250000397 (Overdraft), Loan A/c. No.:30349910000202 (Synd MSME)

సెక్యూరిటీ ఆస్తుల వివరాలు: చరా ఆస్తులు: ప్లాంట్ అండ్ మెషినరీ, స్టాక్స్ మరియు బుక్‌డెట్స్ (టైటిల్ హోల్డర్ పేరు: మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్). స్థిర ఆస్తులు: రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, బహదూర్‌పల్లి గ్రామం వద్ద గల సర్వే నం.69 మరియు 71లోని ప్రమిసెస్ నం.4-47/1 కలిగిన ఎ.0-11.28 గుంటల విస్తీర్ణంలోని భూమి మరియు భవనం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: 20 అడుగుల రోడ్డు, దక్షిణం: M వెంకటేష్‌కు చెందిన సర్వే నం.71లోని వ్యవసాయ భూమి, తూర్పు: సర్వే నం.69 మరియు 71లోని వ్యవసాయ భూమి, పశ్చిమం: సర్వే నం.69 మరియు 71 లోని వ్యవసాయ భూమి (టైటిల్ హోల్డర్ పేరు: మెసర్స్ చల్లా కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్).


తేది: 11-01-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విద్యార్థులకు అస్వస్థత


అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

నంద్యాల(రూరల్): మురికికుంట నుంచి వచ్చిన దుర్వాసనతో పాఠశాలలోని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ సమీపంలోని సెంయిట్ జాన్ పాఠశాల వెనుక 50 సెంట్ల ప్రభుత్వ స్థలంలో మురికి కుంట ఉంది. ఆ పక్కనే పశుగ్రాసం సాగు చేసిన రైతు ఓబులేసు శుక్రవారం పొలానికి మురికి కుంట నుంచి మోటారు ద్వారా నీటిని మళ్లించాడు. ఆ సమయంలో దుర్వాసన రావడంతో పాఠశాలలో 18 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పాఠశాల కరస్పాండెంట్ యోహాన్ 108 వాహనంలో విద్యార్థులను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారి ఆరోగ్యం కుదట పడటంతో ఇంటికి పంపించారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న కుంటను పూడ్చి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కర్నూలులో కల్యాణ్ రామ్ సందడి


అభివాదం చేస్తున్న కల్యాణ్‌రామ్

కర్నూలు కల్చరల్: సినీ హీరో నందమూరి కల్యాణ్‌రామ్ కర్నూలులో సందడి చేశారు. కల్యాణ్‌రామ్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన అమిగోస్ సినిమా ట్రైలర్ లాంచ్ శుక్రవారం కర్నూలు శ్రీరామ థియేటర్‌లో నిర్వహించారు. కల్యాణ్ రామ్ మాట్లాడుతూ ఈనెల 10న సినిమా విడు దల కానుందన్నారు. అన్ని అంశాలతో అన్ని హంగులతో చిత్రం తెరకెక్కిందని, ప్రేక్షకులను తప్పక అలరిస్తుందన్నారు. త్వరలో నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ హాజరవుతారన్నారు. తాత నటించిన రాముడు భీముడు, బాబాయ్ నటించిన వీరసింహారెడ్డి, జూనియర్ ఎన్టీఆర్ నటించిన జై లవ కుశ తరహాలోనే అమిగోస్ ఉంటుందన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DISTANCE EDUCATION

■ Degree : B.Com, CA, BBA, BA, BCA, B.Sc, B.Com BLISc, PG, MBA, MCA, M.Com MSW, MLISc. Sri Vijayadurga Degree College, Kurnool : 90306 28410, 93937 28410 [L-793178]

REAL ESTATE

PLOT FOR SALE

■ ఓర్వకల్లు-శకునాల సోలార్ పార్కు ప్రక్కన 30x40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్ష మాత్రమే. సంప్ర: నితిక డెవలపర్స్ 96118 10669 [L-793196]

■ Plot for Sale : 8 Cent Land East Facing Near Nannur with Kuda Approval Layout Phone : 82978 44172, 97040 40492 [L-793192]

■ రెసిడెన్షియల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. కె.నాగలాపురము, సుంకులమ్మ దేవాలయానికి సమీపంలో, ప్రస్తుతము ఇల్లు కట్టుకుని నివాసం ఉండవచ్చును. Sizes : 30x40, 30x45, సంప్ర: 8341418239. [C-1161828]

■ భాష్యం న్యూ HMDA వెంచర్ @ కొత్తూరు, బెంగుళూరు హైవే 1KM అన్ని డె॥ క్లబ్ హౌస్, స్విమింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్స్ కలవు. ఫోన్ : 9951329192. [HA-729]

HOUSE FOR SALE

■ 76.52 చదరపు గజాల స్థలంలో నూతనంగా నిర్మించిన ఇల్లు నెం. 4-821, రాజవీధి, నందికొట్కూరు, శాంతి సినిమా థియేటర్‌కు అతి సమీపంలో మెయిన్ రోడ్డు పై గల ఇల్లు అమ్మబడును. 9966634642 [L-793191]

■ APOORVA BUILDERS Ready to occupy premium 2 BHK & Duplex houses with Interiors in gated community with park and developments. loan facility available. 81215 87551, 86868 18177 [L-793177]

WANTED

■ ఎర్రనేల భూమి కొనుటకు కావలెను. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాలలో, తక్కువ ధరలో 50 నుండి 500 ఎకరముల వరకు భూమి కావలెను. ✆ 81212 66239 [B-1197900]

TO - LET

■ కర్నూలు శ్రీనగర్ కాలనీ, బి.క్యాంప్, చైతన్య స్కూల్ దగ్గర 5.5 (60x40) సెంట్లలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించిన 2.5 BHK హౌస్ రెంట్‌కు కలదు. 1.5 Tonne A/C ఫిట్టర్ మాస్టర్ బెడ్ రూం & Ward robes పవర్ బ్యాకప్ కవర్డ్ కార్ పార్కింగ్ కలదు. ఎంప్లాయిస్, డాక్టర్స్, అఫీషియల్స్‌కు అనుకూలం. రెంట్: 20వేలు. 93953 49831 [L-793018]

SERVICES

BUSINESS

■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము, అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403 [IA-0136]

■ పర్మినెంట్ ఫ్రాంఛైజీ తక్కువ పెట్టుబడితో ఈరోజే (HR), మీడియా, డిజి॥ మా॥ స్కిల్-సెంటర్, కంప్యూటర్ ఎడ్యుకేషన్, వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రారంభించి డైలీ మా సపోర్టుతో ఆదాయం. ఫోన్ 9908743603 [HA-5589]

ASTROLOGY

■ భార్య భర్త గొడవలు, ప్రేమించి మోసపోవడం, వ్యాపారంలో నష్టాలు, ఆరోగ్య సమస్యలు, ఎటువంటిసమస్యలుఉన్నా3గంటల్లో పరిహారం. ప్రసిద్ధ ఆచార్య.శ్రీశైలంఆస్థానపండితులు.7815999510. [N-1216459]

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V-5625]

WANTED

■ కోవెలకుంట్ల సమీపంలో ప్రముఖ ఇండస్ట్రీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటల డ్యూటీ. 10,500 జీతం + ESI,PF. సంప్ర: 91829 64173 [L-793195]

■ కర్నూలు-జొహరాపురం విజయ థియేటర్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటల డ్యూటీ, 10,000/- జీతం. సంప్ర: 91829 64173, 89771 88253 [L-793194]

■ Wanted Delivery Executives Kurnool local Salary 13000+ Petrol allowance + Incentives. Weekly Holiday, Immediate joining. Cell: 94947 55665, 89190 93026 [L-793197]

■ అపర్ణ TVS నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Sales Executives కావలెను. సంప్రదించవలసిన అడ్రస్: అపర్ణ TVS, బళ్ళారి రోడ్, కర్నూలు. సెల్: 98660 11418 [L-488]

■ కొత్తగా ప్రారంభించిన మా బ్రాంచిలో పనిచేయుటకు 39 స్త్రీ/పు లు కావలెను. జీ: 13 వేలు+ DA 6 వేలు+ బోనస్+ ఫ్రీ రూం, అ: 10th-డిగ్రీ, ITI డిప్లొమా (P/F) శ్రీనివాస టాకీస్, కల్లూరు రోడ్, కర్నూలు. 80748 16824 [L-793045]

■ Wanted Field Executives to work in Banking sector. Good Salary + Incentive + Petrol Allowance. Contact time : 10 am to 6 pm. Ph : 79013 33864 [V-775084]

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి: 90632 69246. [NA-10445]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ, చేతి వ్రాత ద్వారా ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ రాయుటకు స్త్రీ / పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12000/-. ఫోన్ : 72074 45296 [V-6052]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 83500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190562]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-779875]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూ ఫ్రీ, Hyd, Ph: 7995984445 [HA-935]

■ త్రివేణి హోమ్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 16K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 7569955551, 9848571888. [H-786829]

■ ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ J.Group కంపెనీ హైదరాబాద్‌లో పని చేయుటకు ఉత్సాహవంతమైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000 to 40,000/- + కమీషన్. Qualification: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్: 9666688883. [HA-716]

■ యంగ్ ఇండియా ఆఫీసులో జాబ్ చేయుటకు BM, ABM, TL కావలెను. అ: 10th ఫ్రీ రూం, వ: 27 లోపు, జీ: 12K to 32K ఆదాయం సెల్: 9866243104 [T-789]

■ స్పాట్ జాయినింగ్, కర్నూల్ నందు ప్రముఖ ప్రభుత్వ సంస్థలలో ఔట్ సోర్సింగ్ ద్వారా అటెండర్స్, రికార్డు, డిజిటల్ అసిస్టెంట్స్, టీచర్స్ జాబ్స్ కలవు. అ: 18 to 35, జీ: 10K to 22K సెల్: 8297922999 [T-1962]

■ శ్రీలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ఇంట్లో వుండి డేటా ఎంట్రీ మరియు ఓల్డ్ రికార్డ్స్ చూసుకొని న్యూ రికార్డ్స్ రాయుటకు యువతీ/ యువకులు కావలెను. వీక్లీ పేమెంట్ కలదు. సంప్ర: 8885327824. [C-781356]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94909 94349
94412 10725